


మార్లగడ్డలో వృద్ధుడికి కరపత్రం ఇచ్చి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి నోముల భవాని

# సీఎం కేసీఆర్ ఆశీస్సులతోనే అభివృద్ధి

**– ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని**

నిడమనూరు, నవంబర్ 8: సీఎం కేసీఆర్ ఆశీస్సులతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని అన్నారు. బుధవారం మండలంలోని మార్లగడ్డతండా, బాలాపురం, పలుగు, వల్లభాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి బాటలు వేసిన ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌ను మరోమారు గెలిపించాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు. దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైన నియోజకవర్గం రూపు రేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాల అమలుతో పేదవర్గాల సంక్షేమానికి పాటు పడిన ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ గెలిస్తే సంక్షేమ పథకాలకు పాతర వేస్తారని హెచ్చరించారు. అధికారం కోసం కల్లబొల్లి మాటలతో వస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలె డేవిడ్, సర్పంచ్‌లు వంకా బ్రహ్మన్న, పానుగోతు విజయ, నన్నెబోయిన రామలింగమ్మ, ఎంపీటీసీ నన్నెబోయిన సైదమ్మ, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు అల్వాల కళావతి, కందుల సైదమ్మ, కృష్ణమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద్, జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు శివ, పోలె ఇసాక్, రాము, బూడిద లాలయ్య, హరి, శోభన్, కృష్ణయ్య తదితరులున్నారు.

# బుడియబాపు ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 8: మండలంలోని రంగుండ్లలో గిరిజనుల ఆరాధ్య దైవం బుడియబాపు దేవాలయంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, జడ్పీటీసీ సూర్యభాష్యనాయక్‌తో కలిసి బుధవారం ఎమ్మెల్యే నోముల భ గత్‌కుమార్ ప్రత్యేకపూజలు చేశా రు. ఎంపీపీ భగవాన్ నాయక్ నివాసంలో ముఖ్యనాయకులతో సమావేశం ఏర్పాటుచేశారు. అ నంతరం ఇటీవల మృతి చెందిన సూక్కో కుటుంబ సభ్యులను ఎ మ్మెల్యే పరామర్శించారు. సుక్కో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ ఆంగోతు ఆమ్లిలచ్చింరానాయక్, సర్పంచ్ నీలావతి కోట్యానాయక్, బాబురావు ఉన్నారు.



ఎమ్మెల్యే నోముల భగత్‌కు బొట్టు పెడుతున్న ఎంపీపీ భగవాన్‌నాయక్

# నోముల భగత్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

త్రిపురారం, నవంబర్ 8: నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకూ వెళ్లి వివరించారు. మరిన్ని సంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరారు. అందుకు కారు గుర్తుపై ఓటేసి భగత్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, జిల్లా రైతుబంధు సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సుశీల్, అడివయ్య, నాయ కులు జంగిలి శ్రీనివాస్, చింతకాయల యాదయ్య, నారాయణ, సయ్యద్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



త్రిపురారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని జానారెడ్డి
- ఉప ఎన్నికల హామీలను నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే
- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి
- బీఆర్ఎస్‌తోనే గ్రామీణాభివృద్ధి
- ఎమ్మెల్యే నోముల భగత్
- బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి
- ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్



పెద్దవూర: మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్, పక్కన పఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

పెద్దవూర, నవంబర్8: బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మల్లికార్జున ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన బూత్ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఎన్నో మంత్రి పదవులు అనుభవించిన జానారెడ్డి నియోజవర్గాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఏర్పాటు అయ్యాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. గత ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

## గిరిజనులకు గుర్తింపు

గిరిజనుల సమస్యలను పరిష్కరించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. రాష్ట్రం ఏర్పాటుతోనే గిరిజన, ఆదివాసీలకు గుర్తింపు దక్కిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతేనే రాష్ట్రం ఇంకా అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ నాగర్జున సాగర్ అభ్యర్థి నోముల భగత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు బహూమతిగా ఇవ్వలన్నారు. గిరిజనులు అంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడంతో తండాల అభివృద్ధి సాధ్యమైందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలకు ఈ ఆలోచన ఎందుకు రాలేదో ఆలోచించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్, గోనే విష్ణువర్ధన్‌రెడ్డి ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, జట్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ గుంటక వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు జటావత్ రవి నాయక్, ప్రధాన కార్యదర్శి మునిరెడ్డి, మాజీ ఎంపీపీ కురాకుల అంతయ్య యాదవ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, బీఆర్ఎస్‌కే కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ బషీర్, నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్య క్షులు, బూత్ కమీటీ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..

పెద్దవూర: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై భారీగా కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. బుధవారం వివిధ గ్రామలకు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి , ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్సీ, ఎమ్మెల్సీ పార్టీలోకి ఆహ్వానించారు.

## బీఆర్ఎస్‌తో అభివృద్ధి

గుర్రంపోడు: రాష్ట్ర ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం మండలంలోని మొనికానిగూడెంకి చెందిన వివిధ పార్టీలకు చెందిన 40కుటుంబాలకు సర్పంచ్ దుండిగళ్ల పద్మా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు సమక్షంలో గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అరవై ఏండ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన నాయకులు చేయని అభివృద్ధిని పదేండ్లలోనే సీఎం కేసీఆర్ చేశారన్నారు. ప్రజలు మరోమారు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మాజీ సర్పంచ్ రంగరాజు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పరమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు అలు గుబెల్లి కృష్ణారెడ్డి, నాయకులు మాచిన కొండల్‌రెడ్డి, కారింగ్ శేఖర్‌రెడ్డి, జోగు వెంకన్న, నడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



గుర్రంపోడు: గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి



సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

# నోముల భగత్‌కుమార్ గెలుపునకు కృషి చేయాలి

**జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, విజయేందర్‌రెడ్డి**

హాలియా, నవంబర్ 8: నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని వీర్లగడ్డతండా, పేరూరు. మధారిగూడెం గ్రామాల్లో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సమావేశా నికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇరిగి పెద్దులు మాట్లాడుతూ సీం కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలువ లేక గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రలోభాలకు గురి చేస్తున్నదని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా గెలుపు బీఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు కుందారపు సైదులు యాదవ్, సంధ్యరాము, యడవల్లి సుధారాణి నాగరాజు, ఎంపీపీ సలహదారుడు ఆవుల పురుషోత్తం, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల సత్యం, మార్కెట్ డైరెక్టర్ పోశం శ్రీనివాస్‌గౌడ్, పేరూరు దేవస్థానకమిటీ చైర్మన్ రామలింగయ్య, మండల కోప్షన్ సభ్యుడు షేక్‌మున్నా, చేగొండి కృష్ణ, బొమ్ముసైదులు, షేక్ జానీ, జలీల్ పాషా, అంజత్‌ఖాన్ ఉన్నారు.



పేరూరు: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు